అధ్యాయము 36

# గుడారము యొక్క నిర్మాణము

## (భాగము 1)

35వ అధ్యాయములో మోషే ప్రజలను గుడారము యొక్క నిర్మాణము కొరకు సిద్ధపరచగా, 36వ అధ్యాయములో నిర్మాణ పని ప్రారంభమాయెను.

మోషే తన యొక్క అధికారమును బెసలేలు, అహోలీయాబు, మరియుగుడార నిర్మాణము కొరకు పిలువబడిన ఇతర ప్రజ్ఞావంతులకు అప్పగించి, మరియు అప్పుడు అతడు వారిని పనికి పిలచెను (36:1, 2). తరువాత రచయిత ప్రజలు వస్తువులను చాలా ఉదారముగా చివరికి "ఏ అర్పణయైనను ఇకను తేవద్దు" అనునంతగా ఇచ్చిరి (36:3-7).

మిగిలిన అధ్యాయమంతయు ప్రత్యక్ష గుడారము యొక్క నిర్మాణమును గూర్చి, అనగా, గుడారమును కూడా గుర్తించును. ఆ వాక్యము ఈ క్రింది వస్తువల తయారీని వివరించును: లోపలి తెరలు (36:8-13), మేక వెండ్రుకలు మరియు పొట్టేళ్ల తోళ్లు మరియు సముద్రవత్సల తోళ్ల యొక్క తెరలు (36:14-19), పలకలు (36:20-30), అడ్డకట్లులు (36:31-34), రెండు భాగాలను వేరుపరిచే తెర (36:35, 36), మరియు ద్వారమునకు అడ్డ తెర (36:37, 38).

### పనివారి కొరకు పిలుపు (36:1, 2)

**1పరిశుద్ధస్థలము యొక్క సేవనిమిత్తము ప్రతివిధమైన పనిచేయ తెలిసికొనుటకై యెహోవా ఎవరికి ప్రజ్ఞావివేకములు కలుగజేసెనో అట్టి బెసలేలును అహోలీయాబును మొదలైన ప్రజ్ఞావంతులందరును యెహోవా ఆజ్ఞాపించిన అంతటిచొప్పున చేయుదురనెను. 2బెసలేలును అహోలీయాబును యెహోవా ఎవరి హృదయములో ప్రజ్ఞ పుట్టించెనో ఆ పని చేయుటకు ఎవని హృదయము వాని రేపెనో వారి నందరిని మోషే పిలిపించెను.**

**వచనము 1.** ఎక్కడైతే నిర్గమకాండము 35వ అధ్యాయము ముగించబడెనో, ఈ వచనము ఆగకుండా కొనసాగును. 35:30తో ప్రారంభమైన ప్రకరణకు 1వ వచనము ముగింపు వాక్యముగా ఆలోచించబడును.[1] ఎవరితే గుడారమును నిర్మింతురో వారిని గూర్చి మోషే సమాజముతో మాటాలాడిన మాటలు ఇవి - **బెసలేలును అహోలీయాబు**

**ప్రజ్ఞావంతులందరు.** ముందు వచనములు (35:30-35) ఎవరు పనిని నడిపించాలి మరియు ఆ పనికి వారు ఎందుకు అర్హత సాధించెను అనే దానిని సూచించుచుండెను: వారికి అవసరమైన ప్రజ్ఞను దేవుడు వారికి అనుగ్రహించెను. ఈ అధ్యాయము యొక్క మొదటి వచనము వారు ఏమి చేయవలెనో చెప్పును: వారు గుడారమును **యెహోవా వారికి ఆజ్ఞాపించినట్లుగా** ఆయన ఆదేశములను అనుసరిస్తూ, నిర్మించవలెను. గుడార నిర్మాణ విషయమైన వివరణ అంతయు గుడారము దేవుని యొక్క కార్యము మరియు అది ఖచ్చితముగా ఆయన ఆదేశముల ప్రకారము నిర్మించబడవలెను అనే వాస్తవముపై యుండును.

**వచనము 2.** కథనం మార్పులు **మోషే** ఏమి చెప్పెనో దాని నుండి అతడి ఏమి చేసెనో స్మరించుటకు వెళ్లును. సమాజమునకు దేవుడు నిర్మాణమును పర్యవేక్షించుటకు ఎన్నుకొనిన వ్యక్తులను గూర్చి చెప్పిన తరువాత, మోషే ఎవరైతే పని చేయవలెనో వారిని **పిలిపించెను.** మరియొక మాటలలో, అతడు వారిని ఆ పనికి అధికారికముగా నియమించెను; అతడు వారిని పనికి ఏర్పరచెను.[2]

## సమృద్ధియైన అర్పణ (36:3-7)

**[3]ఆ పని చేయుటకై వారు పరిశుద్ధస్థలముయొక్క సేవకొరకు ఇశ్రాయేలీయులు తెచ్చిన అర్పణములన్నిటిని మోషేయొద్దనుండి తీసికొనిరి. అయినను ఇశ్రాయేలీయులు ఇంక ప్రతి ఉదయమున మనఃపూర్వకముగా అర్పణములను అతని యొద్దకు తెచ్చుచుండిరి. [4]అప్పుడు పరిశుద్ధస్థల సంబంధమైన పని అంతయుచేయు ప్రజ్ఞావంతు లందరిలో ప్రతివాడు తాను చేయుపని విడిచివచ్చి [5]మోషేతో - చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన పని విషయమైన సేవకొరకు ప్రజలు కావలసిన దానికంటె బహు విస్తారము తీసికొని వచ్చుచున్నారని చెప్పగా [6]మోషే - పరిశుద్ధస్థలమునకు ఏ పురుషుడైనను ఏ స్త్రీయైనను ఇకమీదట ఏ అర్పణనైనను తేవద్దని ఆజ్ఞాపించెను గనుక పాళెమందంతటను ఆ మాట చాటించిరి; ఆ పని అంతయు చేయునట్లు దానికొరకు వారు తెచ్చిన సామాగ్రి చాలినది, అది అత్యధికమైనది [7]గనుక ప్రజలు తీసికొనివచ్చుట మానిరి.**

**వచనము 3.** నిర్మాణకుల బాధ్యతలలో మొదటిది ప్రజల నుండి **అర్పణలను** స్వీకరించుట తద్వారా వారు ఆ వస్తువులతో నిర్మాణము చేయబడును. ప్రజలు కేవలం వారిని అడిగిన విధముగా, అర్పణలను తెచ్చిరి. **ప్రతి ఉదయమున** వారు **మనఃపూర్వకముగా** తెచ్చిరి. స్పష్టముగా, పనివారు అర్పణలను స్వీకరించుట కొరకే చాలా ఎక్కువ సమయము గడుపుచుండెను అందువలన వారికి నిర్మాణమునకు తక్కువ సమయమే ఉండెను.

**వచనములు 4-7.** పరిణామంగా, వారు **మోషేను** ఆ పరిస్థితిని గూర్చి ఏదైనా చేయుమని బతిమాలెను. వారు ఆపనిని జరిగించుటకు **కావలసిన దానికంటె విస్తారముగా** ఉండెనని వివరించెను. వాక్యము మోషే **ప్రజలు ఇకమీదట ఏ అర్పణ యైనను తేవద్దని ఒక ఆజ్ఞ జారీచేసి** మరియు **ఒక చాటింపును వేయించెను** అని చెప్పును.

సంఘమునకు ఎక్కువగా మరియు మరింత ఇమ్మని లేక వివిధ కారణాలకు ఇమ్మని అడగుట అలవాటు పడిన ఆధునిక పాఠకులకు ఈ సందర్భము ఆశ్చర్యముగా అనిపించును. దేవుని యొక్క ప్రతినిధి ప్రజలను *ఇక ఏమాత్రము తేవద్దని ఆజ్ఞాపించుట* ఊహించుటకు కష్టముగా నుండును ఎందుకనగా వారు అప్పటికే కావలసిన దానికంటె విస్తారముగా ఇచ్చిరి. వారి చరిత్రలో ఈ సమయములో ఇశ్రాయేలీయుల యొక్క గొప్ప, విధేయత గల హృదయములను ఈ సమాచారము ప్రదర్శించును.

## గుడారము (36:8-38)

నిర్మాణము యొక్క సందర్భము 36:8 వద్ద ప్రారంభమై మరియు 38:23 వరకు కొనసాగును. 38:24-31లో ఈ నిర్మాణములో ఉపయోగించిన వస్తువుల విలువ అంచనా వేయబడెను. 39వ అధ్యాయము యాజకత్వ వస్త్రముల తయారీ చెప్తూ నిర్మాణము యొక్క కథ కొనసాగును; అప్పుడు 39:32లో పని మొత్తము ముగించబడినట్లుగా ప్రకటించెను. 35:1-36:7 లోనున్న సారాంశము 36:8లో ప్రారంభమై చెప్పబడిన కథకు ఒక పరిచయ భాగముగా పనిచేయును. నిజానికి, నిర్గమకాండము 25-31 మరియు 35:1-36:7లోనున్న కనుగొనబడిన సమాచారమంత 36:8లో ప్రారంభమగుచున్న గుడారము యొక్క నిర్మాణము యొక్క సందర్భమునకు సిద్ధపడుచున్నట్లుగా ఆలోచించవచ్చును.



**గుడారము యొక్కప్రతిరూపము (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

## నాలుగు కప్పులు (36:8-19)

**[8]ఆ పనిచేసినవారిలో ప్రజ్ఞగల ప్రతివాడును గుడారమును పది తెరలతో చేసెను. అతడు వాటిని నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్ననారతో చిత్రకారుని పనియైన కెరూబులు గలవాటినిగా చేసెను. [9]ప్రతి తెర పొడుగు ఇరువది యెనిమిది మూరలు; ప్రతి తెర వెడల్పు నాలుగు మూరలు; ఆ తెరలన్నిటి కొలత ఒక్కటే. [10]అయిదు తెరలను ఒకదానితో ఒకటి కూర్చెను; మిగిలిన అయిదు తెరలను ఒక దానితో ఒకటి కూర్చెను. [11]మొదటి కూర్పు చివరనున్న తెర అంచున నీలినూలుతో కొలుకులను చేసెను. రెండవ కూర్పున వెలుపటి తెర అంచున అట్లు చేసెను. [12]ఒక తెరలో ఏబది కొలుకులను చేసెను, రెండవ కూర్పునున్న తేరా అంచున ఏబదికొలుకులను చేసెను. ఈ కొలుకులు ఒక దానితో ఒకటి సరిగా నుండెను. [13]మరియు అతడు ఏబది బంగారు గుండీలను చేసి ఆ గుండీలచేత ఆ తెరలను ఒక దానితో ఒకటి కూర్పగా అది ఒక్క గుడారముగా ఉండెను. [14]మరియు గుడారముమీద గుడారముగా మేకవెండ్రుకలతో తెరలను చేసెను; వాటిని పదకొండు తెరలనుగా చేసెను. [15-16]ప్రతితెర పొడుగు ముప్పది మూరలు. ప్రతి తెర వెడల్పు నాలుగుమూరలు; ఆ పదకొండు తెరల కొలత ఒక్కటే. అయిదు తెరలను ఒకటిగాను ఆరు తెరలను ఒకటిగాను కూర్చెను. [17]మొదటి కూర్పునందలి వెలుపటి తెర అంచున ఏబదికొలుకులను చేసెను. మరియు రెండవ కూర్పునందలి వెలుపటి తేరా అంచున ఏబది కొలుకులను చేసెను. [18]ఆ గుడారము ఒక్కటిగా నుండునట్లు దాని కూర్చుటకు ఏబది యిత్తడి గుండీలను చేసెను. [19]మరియు ఎఱ్ఱరంగు వేసిన పొట్టేళ్ల తోళ్లతో గుడారము కొరకు కప్పును దానికి మీదుగా సముద్రవత్సల తోళ్లతో పైకప్పును చేసెను.**

గుడారము యొక్క నిర్మాణ సమాచారము 25వ అధ్యాయము నుండి 31వ అధ్యాయము వరకు ఇవ్వబడిన సూచనల క్రమమును అనుసరించుట లేదు. అయితే గుడారము యొక్క ఉపకరణములతో సూచనలు ఆరంభమగును, గుడారము యొక్క నిర్మాణము - ఉపకరణములు ఉంచవలసిన గుడారముతో ప్రారంభమగునని సమాచారము. నిర్మాణము - స్పష్టముగా సూచనలను అనుసరించెను (26:1-14 పై వ్యాఖ్యలు చూడుము).

**వచనములు 8-19.** నిర్గమకాండము ఈ భాగమంతటిలోను **గుడారము** యొక్క నిర్మాణము గూర్చి చెప్పబడిన వ్యక్తి **బెసలేలు.** అతడు ఒక నిర్మాణ కార్మికునిగా, పని యొక్క నిర్మాణ కార్యదర్శిగా పనిచేసెను. క్రమముగా అనుసరించు వివరణ **అతడు చేసెను** లేక దానికి సమానమైన అను పదములను, బెసలేలును సూచిస్తూ వాడబడును. 37:1లో అతడు మరల పేరు చేత ప్రస్తావించబడెను, మరియు "అతడు" అనే సర్వనామము - బెసలేలును సూచిస్తు - 38:20లో పని పూర్తియైనంత వరకు వాక్యముల యొక్క నామముగా కొనసాగును. 39:1 వరకు "వారు" అని గుడారమును మరియు దాని ఉపకరణములను చేసిన వారి నామముగా మాట్లాడుచు ఉపయోగించిన వాక్యము వరకు కాదు.

ఈ ప్రకరణ బెసలేలు **తెరలు** చేసెనని చెప్పుచు ప్రారంభమగును. గుడారము దానికదే ఒక గుడారము, అట్టలపై కూర్చబడిన ఒక అల్లిక పని యొక్క నాలుగు

కప్పులను కలిగియున్న, ఒక చిన్నదైన దేవాలయము. లోపలి కప్పు రంగుల **పేనిన సన్నానారతో** చిత్రకారుని పనియైన **కెరూబులు** గలవాటిగా చేసెను (36:8). దానిపైన కప్పు **మేక వెండ్రుకలతో** (36:14) చేయబడెను. ఈ రెండు లోపలి కప్పులు ఒకొక్క తెరలు ఒకదానితో ఒకటి కూర్చి రెండు పెద్ద కప్పులుగా సిద్ధపరచెను, ఏవైతే **కొలుకులు** మరియు **గుండీలతో** కలుపబడెను. ఈరెండు కప్పులు **పొట్టేళ్లు తోళ్లు** మరియు **సంద్రవత్సల తోళ్ల** కప్పులచే కప్పబడెను (36:19).

## గోడలు: పలకలు మరియు దిమ్మలు (36:20-34)

**[20]మరియు అతడు గుడారమునకు తుమ్మకఱ్ఱతో నిలువు పలకలు చేసెను. [21]పలక పొడుగు పది మూరలు పలక వెడల్పు మూరెడునర. [22]ప్రతి పలకకు ఒకదాని కొకటి సమదూరముగల కుసులు రెండు ఉండెను. అట్లు గుడారముయొక్క పలకలన్నిటిని చేసెను. [23]కుడివైపున, అనగా దక్షిణ దిక్కున ఇరువది పలకలుండునట్లు గుడారమునకు పలకలు చేసెను. [24]ఒక్కొక్క పలక క్రింద దాని రెండు కుసులకు రెండు దిమ్మలను, ఆ యిరువది పలకల క్రింద నలుబది వెండి దిమ్మలను చేసెను. [25-26]గుడారము యొక్క రెండవ ప్రక్కకు, అనగా ఉత్తర దిక్కున ఇరువది పలకలను వాటి నలుబది వెండి దిమ్మలను, అనగా ఒక్కొక్క పలక క్రింద రెండు దిమ్మలను ఒక పలక క్రింద రెండు దిమ్మలను చేసెను. [27]పడమటి దిక్కున గుడారముయొక్క వెనుకప్రక్కను ఆరు పలకలు చేసెను. [28]వెనుక ప్రక్కను గుడారముయొక్క మూలలకు రెండు పలకలను చేసెను. [29]అవి అడుగున కూర్చబడి మొదటి ఉంగరముదాక ఒకదానితో ఒకటి శిఖరమున కూర్చబడినవి. అట్లు రెండు మూలలలో ఆ రెండు పలకలు చేసెను. [30]ఎనిమిది పలకలుండెను; వాటి వెండి దిమ్మలు పదునారు దిమ్మలు; ప్రతి పలక క్రింద రెండు దిమ్మలుండెను. [31]మరియు అతడు తుమ్మకఱ్ఱతో అడ్డకఱ్ఱలను చేసెను; గుడారముయొక్క ఒక ప్రక్క పలకకు అయిదు అడ్డ కఱ్ఱలను [32]గుడారముయొక్క రెండవప్రక్క పలకలకు అయిదు అడ్డకఱ్ఱలను, పడమటివైపున గుడారముయొక్క వెనుకప్రక్క పలకలకు అయిదు అడ్డకఱ్ఱలను చేసెను. [33]పలక మధ్యనుండు నడిమి అడ్డకఱ్ఱను ఈ కొననుండి ఆ కొనవరకు చేరియుండ చేసెను. [34]ఆ పలకలకు బంగారు రేకులు పొదిగించి వాటి అడ్డకఱ్ఱలుండు వాటి ఉంగరములను బంగారుతో చేసి అడ్డకఱ్ఱలకు బంగారు రేకులను పొదిగించెను.**

**వచనములు 20-34.** గుడారము యొక్క నిర్మాణ కథనము గుడారము యొక్క రూపమునకు ఆకారమును ఇచ్చిన **పలకలు** మరియు **దిమ్మలు** కప్పుల నుండి కొనసాగెను. 36:20-34లో వారి నిర్మాణ సమాచారము 26:15-29లోనున్న సూచనలకు దగ్గరగా సరిపడెను. **తుమ్మకఱ్ఱ**తో చేయబడిన కప్పులు నిలువు పలకల కూర్పుపై ఉంచబడెను (36:20) మరియు **బంగారము**తో పొదగబడెను (36:34). ఆ పలకలు **అడ్డకఱ్ఱలు** మరియు **వెండి దిమ్మల**చేత సరియైన స్థలములో ఉంచబడెను. అవి అయిదు అడ్డదిమ్మల చేత కూర్చబడి, మరియు **బంగారముతో** పొదిగించబడెను (36:34). **పలకల మధ్యనుండు నడిమి అడ్డకఱ్ఱను ఈ కొననుండి ఆ కొనవరకు**

**చేరియుండ చేసెను** (36:33).

### తెర మరియు అడ్డ తెర (36:35-38)

**35మరియు అతడు నీల ధూమ్ర రక్తవర్ణములుగల అడ్డతెరను పేనిన సన్నునారతో చేసెను, చిత్రకారుని పనియైన కెరూబులుగలదానిగా దాని చేసెను. 36దాని కొరకు తుమ్మకఱ్ఱతో నాలుగు స్తంభములను చేసి వాటికి బంగారు రేకులను పొదిగించెను. వాటి వంకులు బంగారువి, వాటికొరకు నాలుగు వెండి దిమ్మలను పోతపోసెను. 37మరియు అతడు గుడారపు ద్వారముకొరకు నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్నునారతో బుటా పనియైన అడ్డ తెరను చేసెను. 38దాని అయిదు స్తంభములను వాటి దిమ్మలను చేసి వాటి బోదెలకును వాటి పెండె బద్దలకును బంగారు రేకులను పొదిగించెను; వాటి అయిదు దిమ్మలు ఇత్తడివి.**

**వచనములు 35-38.** ఈ అధ్యాయము రెండు భాగములను వేరుచేయు **అడ్డ తెర** తయారుచేయుట మరియు **గుడార**ద్వారమునకు **తెర**గా పనిచేయు దాని తయారీని గూర్చి చెప్తూ ముగించబడును. 26:31-37లో ఇవ్వబడిన సూచనలకు కేవలం తెర యొక్క పనితీరు మరియు ప్రాముఖ్యత గూర్చి మాటలాడు సూచనలు తప్ప తెర మరియు అడ్డతెరల నిర్మాణము యొక్క కథ సమాంతరముగా ఉండును: ఇది అతి పరిశుద్ధ స్థలము సరిహద్దును నిర్వచిస్తు గుర్తించబడెను.

## అన్వయము

### పనిని ప్రణాళిక వేయుము, మరియు ప్రణాళికను పనిచేయుము

### (అధ్యా. 25-31; 36-40)

"పనిని ప్రణాళిక వేయుము, మరియు ప్రణాళికను పనిచేయుము," అని ఎవరు చెప్పినను, నిర్గమకాండము నుండి ఆ ఆలోచనను తీసికొని యుండవచ్చును. 25 నుండి 31 వరకు గల అధ్యాయములలో, దేవుడు ప్రణాళికను ఇచ్చెను; అతడు పనిని ప్రణాళిక వేసెను. 36 నుండి 40 వరకు గల అధ్యాయములలో, ఇశ్రాయేలీయులు ఆ ప్రణాళిక ప్రకారము పనిచేసెను. ఆ వాక్య భాగము దేవుడు తన గృహమును నిర్మించుటను గూర్చి క్రమమైన, వ్యాపారప్రద మార్గమును పొందుటను ప్రదర్శించును. బహుశా దేవుడు తన ప్రజలను ఈ నిర్మాణము గూర్చి అతడు వెళ్లిన క్రమబద్ధమైన విధానము నుండి ఒక పాఠము నేర్చుకొనవలెనని కోరుచుండెను. సంఘములు క్రమములేని సంస్థలు కావచ్చు. క్రమబద్ధముగా ఉండుట లేఖన సంబంధమైనది, ప్రణాళికలు తయారుచేసి మరియు వాటిని చేయుట, సంఘము యొక్క వ్యవహారములు ఒక క్రమ పద్ధతిలో జరిగించుట. అదే సమయములో, మనము ధనము-దాచుకొను లేక భవన-నిర్వహణ వ్యాపారములో కాదు గాని, మనము ఆత్మల

రక్షించు వ్యాపారములో ఉన్నామని తప్పక జ్ఞాపకముంచుకొనవలెను.

ఆధారములు యేసు భూమిపై తన పనిని ఒక క్రమబద్ధమైన పద్ధతిలో జరిగించెనని, అలాగే పౌలు రోమా ప్రపంచములో అతడు సువార్త ప్రకటించుచుండగా అతడు ఒక నిర్దిష్టమైన పని వ్యూహ్యామును కలిగియుండెను, మరియు ఆది సంఘములు (యెరూషలేములో మరియు అంతియొకయలో నున్నటువంటివి) ఒక క్రమపద్ధతిలో పనిచేసెనని సూచించును. అదే విధముగా, మనము వ్యక్తిగత పనివారిగా మరియు సమాజములుగా "పనిని ప్రణాళిక వేయుటకు, మరియు ప్రణాళికను పనుచేయుటకు" - మనము మన పనులను పద్ధతి ప్రకారం మరియు క్రమబద్ధమైన విధానములో చేరుటకు ప్రయత్నించవలెను.

## ప్రభువు సంఘమును నిర్మించుట (35:1-36:7)

క్రైస్తవులు నిరంతరము దేవుని యొక్క గృహమైన, ప్రభువు సంఘమును నిర్మించును - ఆరంభము నుండి దానిని క్రొత్త ప్రదేశములలో, మరియు అప్పుడు దానిని సంఖ్యాపరముగా మరియు ఆత్మీయముగా రెండు విధములుగా నిర్మించుచుండెను. ప్రభువు సంఘమును నిర్మించుటకు మనము విజయవంతముగా ఎలా సహాయపడగలము? 1 కొరింథీయులకు 3:9, 10లో పౌలు మనకు నేర్పరియైన శిల్పకారుని వలె ఉండవలెనని చెప్పెను. గుడారము నిర్మించిన ఇశ్రాయేలీయుల ఉదాహరణ పరిగణించుటకు మనము జ్ఞానము కలిగి యుండవలెను. వారు దానిని ఎలా చేసెను?

గుడారము నిర్మాణము యొక్క వివరణ ఇశ్రాయేలీయులు వారి నైపుణ్యతలను మరియు సామర్థ్యాలను దాని నిర్మాణములో వాడుటను విశదీకరించును. గుడారము కొరకు అర్పణలలో కొన్ని "వివేక హృదయముగల స్త్రీలచే" (35:25) లేక "జ్ఞాన హృదయముగల స్త్రీలచే" (35:26) తయారు చేయబడిన వస్త్రములను కలిగియుండెనని వాక్యము సూచించును.

గుడారము యొక్క అసలైన నిర్మాణము ఆ ఉద్దేశము కొరకు ఎవరైతే వారి ప్రత్యేక నైపుణ్యమును వాడిరో ఆ ప్రజలను కూడా వాక్యము ప్రముఖముగా చెప్పును. గుడారము యొక్క అసలైన నిర్మాణము కొరకు బెసలేలును పిలవవలెనని యెహోవా మోషేకు చెప్పెను, అతడు "జ్ఞానవిద్యా వివేకములును సమస్తమైన పనిలా నేర్పును వానికి కలుగునట్లు దేవుని ఆత్మ పూర్ణునిగా చేసియున్నాను" అని చెప్పెను (31:3). దీనికి తోడు, దేవుడు అహోలీయాబును మరియు ఇతర నేర్పరులను నిర్మాణములో సహాయమునకు, వారు అది చేయుటకు అవసరమైన నైపుణ్యతలను ఇచ్చుటకు పిలచెను (31:6). నిర్గమకాండము 35లో బెసలేలు మరియు ఇతర పనివారు నిజానికి పనికి నియమించబడ్డారు. మరలా, మోషే బెసలేలును మరియు అతని సహాయకులను యెహోవా పిలచెనని మరియు వారికి కావలసిన నైపుణ్యతను వారికి అనుగ్రహించెనని ఉద్ఘాటించెను (35:30-35). నిర్గమకాండము 36:1లో మనము చదువుతాము,

> "పరిశుద్ధస్థలము యొక్క సేవనిమిత్తము ప్రతివిధమైన పనిచేయ తెలిసికొనుటకై

యెహోవా ఎవరికి ప్రజ్ఞావివేకములు కలుగజేసెనో అట్టి బెసలేలును అహోలీయాబును మొదలైన ప్రజ్ఞావంతులందరును యెహోవా ఆజ్ఞాపించిన అంతటిచొప్పున చేయుదురనెను" (36:2 చూడుము).

ఈ పుస్తకము బెసలేలును గుడారము యొక్క నిర్మాణము కొరకు గౌరవించెను (38:22).

గుడారము యొక్క నిర్మాణములో వాడబడిన అర్పణలలో మూడు సత్యములు మన పరిగణనలో నిలచును.

*ఈ పురుషులు మరియు స్త్రీలు కలిగియున్న నైపుణ్యతలు దేవునియొద్ద నుండి వచ్చెను.* ఏ రకములైన అర్పణలు చేరియుండెను? వారి బహుమానములు వారు ప్రవక్తలుగా మారుట కాదు, యెహోవా వాక్యమును అనర్గళముగా మాటలాడ గలుగుట కాదు. అవి *నిర్మాణము కొరకు*అవసరమైన నైపుణ్యతలు: కళారూపక నమూనాలు తయారుచేయుట, ఏర్పాటుల కొరకు రాయిని కోయుట, చెక్కనుచెక్కుట, చెక్కుట, అల్లికపని, మరియు నేత సంబంధమైనవి. మనము మన సామర్థ్యతలన్నియు, అవి ఏవైనా, దేవుని యొద్ద నుండి వచ్చెనని తెలిసికొనవలెను. ఆయన కేవలం ప్రసంగించు లేక బోధించు లేక పాటలు నడిపించు లేక నాయకత్వ కళలు ఇవ్వలేదు; ఆయన క్రైస్తవులకు వారి పనిలో వారికి అవసరమైన నైపుణ్యతలు వడ్రంగులుగా, ఎలక్ట్రీషియన్లుగా, ప్లంబర్లుగా మరియు కుట్టేవారిగా కూడా ఇచ్చెను. ఒకవేళ నీవు ఒక కారును బాగుచేయ గలిగితే, విరిగిన గొట్టమును సరిచేయ గలిగితే, లేక ఒక కంప్యూటర్ సరిగా పనిచేయులాగున చేయగలిగితే, అప్పుడు నీవు దేవుని యొద్ద నుండిప్రతిభను కలిగియున్నావు.

*ఈ వ్యక్తులు వారి సామర్థ్యతలను దేవుని యొక్క సేవలో ఉపయోగించుటకు సిద్ధముగా ఉన్నారు.* బైబిలు వారి సిద్ధపాటును ఉద్ఘాటించుటలేదుగాని, ఈ కారణమునకు దేవుడు వారిని వారు సమర్పించుకొని మరియు వారి ప్రతిభ కొరకు బలవంతము చేసెనని ఈ వాక్యములో ఏ సూచన లేదు. దేవుడు వారిని పిలచెను, మరియు ఆయన పిలుపుకు జవాబిచ్చుటకు వారు సిద్ధముగా ఉన్నారు.

*తలాంతులు కలిగియున్న ప్రజలు వాటిని ఉపయోగించుటలో వారి సమయమును ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నారు.* ఒక భావనలో, గుడారము నిర్మించుటకు మూడు రకములైన సహకారములు అవసరము: ధనము, ప్రతిభ, మరియు సమయము యొక్క సహకారములు. ప్రజ్ఞావంతులైన వ్యక్తులు వారి జీవితములో ఆరు నెలలు కంటె ఎక్కువ గుడారము నిర్మాణములో పెట్టుబడిపెట్టుటకు సిద్ధముగా ఉండెను. ఈ పనిపై, వారమునకు ఆరు రోజులు, నెలల తరబడి నిరంతరము వారు పనిచేసెను. అది ముగించబడేంత వరకు వారు దానితోనేయుండెను.

ఈ రోజు సంఘము యొక్క అవసరత ఏమిటి? మరింత ధనమా? సాధారణముగా మాట్లడితే, ఏది అవసరమో అది చేయుటకు సభ్యులు తగినంత ధనము కలిగియుండెను, కాని వారు మరింత ఉదార దాతలుగా మారవలసిన అవసరం ఉంది. మరింత ప్రతిభా? నియమం ప్రకారం, దాదాపు సభ్యత్వం యొక్క ఏ సమాజము లోనైనా, దేవుడు కోరుకొనే ప్రతిదానిని సాధించుటకు సమృద్ధియైన ప్రతిభ సంఘము

కలిగియున్నది. దేనికన్నా మరిఎక్కువగా చాలా స్థలములలో సంఘమునకు అవసరమైనది సమయము - అనగా, సభ్యులు యెహోవా యొక్క పనిలో పెట్టుటకు సిద్ధపడు సమయము. మంచి సామర్థ్యతలు కలిగియున్నవారు ఆసామర్థ్యతలను ఒకవేళ దేవుని సేవలో వాడుటకు స్వచ్ఛందముగా వారి సమయమును ఇచ్చుటకు ఇష్టపడకపోతే ఏమి మంచిది? బైబిలు చదువుచు, ప్రార్థిస్తూ, సంఘము యొక్క ఆరాధనలలో దేవుని ఆరాధిస్తూ, రోగులను దర్శిస్తూ, పొరుగువారికి సహాయపడుతూ, సంఘము యొక్క కార్యాలలో నిమగ్నమవుతు, మన స్నేహితులకు క్రీస్తు గూర్చి బోధించుచు, మరియు సేవ పని చేయుచు - మనము మన సమయమును దేవునికి సేవచేయుటకు వాడుటకు సిద్ధముగా ఉండాలి.

సంఘము దేవుడు దానిని ఏమైయుండవలెనని కోరుకొనునో అలా ఉండుట కొరకు, సభ్యులు వారి సామర్థ్యతలను, వారి సమయమును, మరియు వారి ధనమును ఆ పనికై ఇవ్వవలసిన అవసరము ఉన్నది. ఒకవేళ వారు ఇస్తే, గుడారము నిర్మించబడిన రీతిగానే, మనమెక్కడికి వెళ్లినా సంఘము నిర్మించవచ్చును. అప్పుడు దేవుడు అప్పుడు ఎలా ఆనందించెనో, అలాగే ఈరోజు ఆనందించును.

## దేవుడు ప్రజలకు ప్రతిభను ఇచ్చును (36:1)

గుడారము నిర్మించుటకు వాడబడిన నైపుణ్యతలు దేవుడు-ఇచ్చినవి. అదే విధముగా ఈరోజు, మనము కలిగియున్న ప్రతి సామర్థ్యత మరియు ప్రతిభ దేవుని యొద్ద నుండి వచ్చినది: "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనమువలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). మన ప్రతిభలకు లేక నైపుణ్యాలకు మనము గొప్ప తెచ్చుకొనుటకు ప్రయత్నించకుండా, దేవునికి ఘనత ఇవ్వవలెను. మనము వాటిని మనకు ఇచ్చినందుకు ఆయనను స్తుతించాలి మరియు ఆయన రాజ్యములో దేవుని మహిమార్థము వాటిని ఉపయోగించాలి.

---

సూచనలు

[1]వచనము 1 ముందు ప్రకరణ యొక్క ఒక భాగమని సూచిస్తూ, వచనము 2 తో ఒక క్రొత్త ప్రకరణ ప్రారంభమగునని NASB సూచించును. [2]క్రొత్త నిబంధనలో కూడా ఇదే విధమైన ఒక విధానము అనుసరించబడెను. దేవుడు సమయానుగుణంగా సిద్ధపరచి మరియు ఒక పని కొరకు ప్రజలను ఎన్నుకొనెను - కొన్ని సందర్భాలలో వారి అర్హతలను సూచించెను. అప్పుడు వారు అధికారికంగా "నియమింపబడును" లేక పనికి ఏర్పాటు చేయబడును. భోజనము పంచుటకుఏడుగురు పురుషుల ఎంపికను (అపొ. 6:1-6) మరియు పౌలు మరియు బర్నబాలు వారి సువార్త పని కొరకు వారి యొక్క ఎంపికను (అపొ. 13:1-3) సరిపోల్చుము.